

# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం | 20 నవంబర్ | 2023 | పేజీలు: 8


## బిఎస్పీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్‌పై గొడ్డళ్లతో దాడి



**సూర్యాపేట నవంబర్ 19, మనం ప్రతినిధి:** ఆత్మకూరు (ఎస్) మండలం గట్టికల్లు గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సాయంత్రం 7గంటల ప్రాంతంలో బీఎస్పీ పార్టీ అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా అక్కడే ఉన్న స్థానికులు కొందరు వట్టె జానయ్య యాదవ్ ఆయన డ్రైవర్‌పై విచక్షణరహితంగా గొడ్డళ్లతో దాడి చేయడం జరిగింది. దీంతో ఒకసారిగా గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితి చోటుచేసుకుంది. దాడిలో వట్టె జానయ్య యాదవ్ అనుచరుడికి తీవ్ర గాయాలయ్యాయి. అక్కడే బీఎస్పీ, బీఆర్ఎస్ నాయకులు పరస్పర వాగ్వివాదానికి దిగారు. వెంటనే గాయపడిన వట్టె జానయ్య పోలీసులకు ఫిర్యాదు చేశారు. హుటాహుటిన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దాడికి పాల్పడిన నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి



**సూర్యాపేట నవంబర్ 19 మనం ప్రతినిధి:** అయ్యప్ప దీక్ష వలన ఏకగ్రత, క్రమశిక్షణలతో పాటు ప్రశాంతమైన ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని మంత్రి గుంటక ండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని విద్యానగర్‌లోని శ్రీ ధర్మ శాస్త్ర అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి హజరై మాట్లాడు తూ...... సన్మార్గంలో నడవడానికి అన్ని మాలల స్వాములు దోహదపడతారని, ప్రతి దీక్ష పనులలో అయ్యప్ప కొలువైతీరుతాడని, కులమతాలకు అతీతంగా అందరు ఒక్కటేనని తెలియజేశారు. అకుంఠిత దీక్షతో స్వాములు 41 రోజుల దీక్షలో ఉండటం అభినందనీయమని అన్నారు. చెప్పులు లేకుండా నడవడంతో రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, చన్నీటి స్నానంతో రోగాలు దూరమవుతాయని, ప్రతి ఒక్కరికి అయ్యప్ప ఆశీస్సులు ఉండాలని కోరారు. ఆయన వెంట డా. ఊర రామ్మూర్తి యాదవ్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి సంక్షేమాన్ని చూసి గెలిపించండి: మంత్రి**

గత పదిసంవత్సరాలలో సూర్యాపేట నియోజకవర్గం రూపురేఖలు మార్చిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తేజా హై స్కూల్‌లో ఆర్యవైశ్య సంఘం నాయకులు బిక్కుమళ్ల కృష్ణ ఆధ్వర్యంలో ఆ సంఘం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా



మంత్రి మాట్లాడుతూ.... మనం వేసే ప్రతి ఓటుతోనే గత పది సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియా డారు. హైదారాబాద్ మూసి నీరు త్రాగిన పరిస్థితి



గతంలో ఉండేదని, కానీ నేడు ఆ పరిస్థితి లేకుండా ఇంటింటికి మిషన్‌భగీరథ ద్వారా మంచినీరును అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దేనని అన్నారు. స్వరాష్ట్రంలో 24 గం. విద్యుత్ అమలు అవుతుందని, ఏ రాష్ట్రంలోకూడా అమలు కావడంలేదని గుర్తు చేశారు. 2014 కు పూర్వం, ఆ తర్వాత 10 ఏళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని గమనించి ప్రజలు ఓట్లు వేయాలని సూచించారు. గతంలో చందాల పేరుతో దందాలు నిర్వహించి బెదిరించే వారని, శాంతి భద్రతలతో ప్రశాంతమైన వాతవరణంలో ప్రజలు వ్యాపారాలు చేసుకుంటున్నారని తెలిపారు. స్మశాన వాటికలను రూపుదిద్ది వైకుంఠదా మాలుగా మార్చామని, పెళ్లికాని అమ్మాయిలకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా నిరుపేదల ఇంట్లో వెలుగులు నింపిన మహనీయుడు **మిగతా 2లో...**



## ఘనంగా జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవ వేడుకలు

- హాజరైన ఐఐసిటి డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

**నల్గొండు నవంబర్ 19 (మనం న్యూస్)** గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన ప్రతిష్ఠాన్, సిద్ధార్థ యోగ విద్యాలయం మరియు డాక్టర్ రామచంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవ వేడుకలు హైదరాబాద్ తార్నాక ఐఐసిటిలోని వివేకానంద ఆడిటోరియంలో ఈరోజు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను ఐఐసిటి డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మన భారతీయ సాంప్రదాయం, సంస్కృతి, సనాతన ధర్మంలో జీవిస్తే ప్రకృతి రక్షించబడుతుందని అన్నారు. చిన్నప్పటినుండి **మిగతా 2లో...**

## ప్రజలు మెచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

- మార్నింగ్ వాకింగ్‌లో ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
- గడపగడపకు కాంగ్రెస్ పథకాలు ప్రచారం చేయాలి



**హుజూర్‌నగర్,నవంబర్19,మనంన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఎన్నికల మానిఫ్యాస్టోను గడపగడపకు తీసుకెళ్ళాలని ఇవి ప్రజలు మెచ్చిన సంక్షేమ పథకాలుగా ఉండి కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని ఎంపీ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని ఇందిరా చౌరస్తా నుండి మార్నింగ్ వాకింగ్ చేస్తూ చిరు వ్యాపారులను పలకరిస్తూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఉత్తమ్‌కు మార్‌రెడ్డి మాట్లాడుతూ... 9సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని సీఎం కేసీఆర్‌కు ప్రజలు వీఆర్ఎస్ ఇస్తారని కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అత్యధిక మెజార్టీతో గెలిచి అధికారం స్థాపిస్తుందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు 100శాతం అమలు చేస్తామన్నారు. ముఖ్య ంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అగడాలు మితిమీరిపోయాయని అవినీతి అక్రమాలు, ప్రభుత్వ ప్రైవేట్ భూముల కబ్జాలు, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెరిగాయన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమని అవినీతి అక్రమాలను, దోచుకున్న ప్రజాధనాన్ని కక్కిస్తామన్నారు. శ్రీనగర్ కాలనీలో రిటైర్డ్ ఉద్యోగు లతో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. మలిదశ ఉద్యమకారు లకు 250గజాల ఇంటిస్థలం, భృతిని కల్పిస్తామన్నా ు. అనంతరం గరిడేపల్లి మండలం కుతూబ్‌షాపురం గ్రామంలో రామాలయం, **మిగతా 2లో...**

## పేట నియోజకవర్గంలో నీలి జెండా ఎగరటం ఖాయం

- బహుజన వాదాన్ని బలపరిచేందుకే బిఎస్పీలో చేరికలు
- అభివృద్ధి పేరా కోట్ల రూపాయాలు కొల్లగొట్టిన మంత్రి
- ఎన్నికల ప్రచారంలో ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె



**సూర్యాపేట నవంబర్ 19 మనం ప్రతినిధి:** పట్టణంలోని జమ్మిగడ్డ, బర్లపెంట బజార్లలలో బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్యయాదవ్ ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహి ంచారు. ఈసందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.... దొరల పాలనకు విముక్తి కలుగాలంటే నీటి జెండా ఎగురాలని పిలుపునిచ్చారు. ప్రజలు ప్రతి ఒక్కరు ఏనుగు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే పిల్లల భవిష్యత్ బాగుపడుతుందని, అభివృద్ధి పేరుతో వందల కోట్లను దండుకున్న మంత్రి జగదీష్‌రెడ్డి ఉద్యోగాలు ఇప్పిస్తామంటు



పేదల వద్దనుండి లక్షల రూపాలయను వసూలు చేశారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలంతా, బిసీలంతా ఏకమై బహుజనవాధాన్ని గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి పావని, ఆ పార్టీ నాయకులు గండూరి కృపాకర్, అన్నెపర్తి రాజేష్, లింగానాయక్, కుంభం నాగరాజు, రజిత, మీర్ అక్బర్, మల్సూర్, నజీమా, వెంకన్న, కళమ్మ, సతీష్, నరేష్, రజిత, పద్మ, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

**బిఎస్పీలో చేరికలు**

నియోజకవర్గ పరిధిలోని సూర్యాపేల రూరల్ రుప్లాతండా, చివ్వెంల మండల పరిధిలోని పాండ్యా నాయక్ తండాలకు చెందిన 150 మంది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు ఆయా పార్టీలకు రాజీనామ చేసి ఆదివారం బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో ఆ పార్టీ కండువ కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో సుక్కో లక్ష్మణ్, శంకర్, రమేష్, బిక్షం, చందు, కళ్యాణ్, నెహ్రూ, సైదులు, రాజు, సురేష్, తదితరులు ఉన్నారు.

## అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

కేసిఆర్ అని, ఏ గ్రామంలోకి వెళ్లిన కాళేశ్వర జలాలతో పచ్చని పంటపోలాలు దర్శనమిస్తున్నాయని అన్నారు. పేట అభివృద్ధి చెందడంతో కార్పోరేట్ సంస్థలు తమ వ్యాపారాలను ఇక్కడ స్థాపించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధికల్పించారని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉప్పల ఆనంద్, మొరిశెటి శ్రీనివాస్, సత్యనారాయణ, రాజా, శ్యామ్, లక్ష్మీకాంత్, వంశీ, శ్రీనివాస్, సోమేశ్వర్, వెంకన్న, చంద్ర శేఖర్, నాగేశ్వర్రావు, పురుషోత్తమ్, తదితరులు పాల్గోన్నారు.

**ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించిన మంత్రి కుటుంబ సభ్యులు**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పట్టణంలోని 15, 48 వార్డులలో ఆదివారం మంత్రి సతీమణి గుంటకండ్ల సునీత, కూమారుడు వేమన్‌రెడ్డి, తండ్రి చంద్రరెడ్డి, సోదరి కట్టరేణుకలు ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... దశాబ్ధాలు గా వెనుకబడిన సూర్యాపేట నియోజకవర్గాన్ని రూపురేఖలు మార్చిన ఘనత మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఓట్లు అడిగే హక్కు కాంగ్రెస్, బిజెపిలకు లేదని, ఆ పార్టీలు చెప్పే హామీలను ప్రజలు నమ్మవద్దని, 60 ఏండ్ల పాలనలో త్రాగు, సాగు నీటికి ప్రజలు ఎన్నోఇబ్బందులను ఎదుర్కోన్నారని, విద్యుత్ కోసం పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నాడు ఉండేదని, స్వ రాష్ట్రంలో నేడు ఆ పరిస్థితి లేదని రైతులకు సాగు నీరు, 24 గం. విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణనేనని పేర్కోన్నారు. ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన నీరు ఇంటింటికి అందుతుందని తెలిపారు.బిజెపి పాలిత రాష్ట్రాలలో కరెంట్ కోసం రైతులు అవస్థలు పడుతున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలను నేరవేర్చిందని, ప్రజలు గమనించి మంత్రిని మూడవసారి గెలిపించాలని కోరారు.

## ఘనంగా జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవ వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకృతిని ప్రేమించడంతో పాటు ప్రకృతికి అనుకూలంగా జీవించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రకృతి వైద్యులు డాక్టర్ కె .వై . రామ్ చంద్రలి మాట్లాడుతూ ప్రపంచంలో ఒక మనిషి మాత్రమే ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాడని, అది ఆపకపోతే ఎన్నో విపత్తులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇల్లే వైద్యశాల, వంటగది, మందుల షాపు, అమ్మే డాక్టర్ కావాలని అప్పుడు మాత్రమే సంపూర్ణ ఆరోగ్య భారతదేశం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో ప్రభుత్వ అనుమతి తీసుకొని ప్రభుత్వ అన్ని యాజమాన్యాల విద్యాసంస్థల హైస్కూల్ విద్యార్థులకు ఎస్ఎస్ఏఫ్ (తెలంగాణ రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం) ఆధ్వర్యంలో "మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర"అనే అంశంపై మండల, జిల్లా, రాష్ట్రస్థాయి ఉపన్యాస పోటీలు నిర్వహించి జిల్లాస్థాయిలో లిప్రథమ బహుమతి 3000/-, ద్వితీయ బహుమతి 2000/- తృతీయ బహుమతి 1000/-ఇచ్చి అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో 29 జిల్లాల విద్యార్థులు పాల్గొనగా లిరాష్ట్రస్థాయి ప్రథమ బహుమతిలి జోగులాంబ గద్వాల జిల్లాకు చెందిన ZPHS అమరవాయి పాంశాల విద్యార్థి కే. కేశవర్ధన్ అందుకున్నాడు. 12,000/- నగదు, మేమంటో, సర్టిఫికెట్, చేనేత శాలువతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి సూర్యాపేట జిల్లా ZPHS నడిగూడెం విద్యార్థిని నజ్ మీన్‌కి 9000/- నగదు, మొమెంటో, సర్టిఫికెట్, శాలువాతో సత్కరించారు. రాష్ట్రస్థాయి తృతీయ బహుమతిలి జగిత్యాల జిల్లా ZPHS భూపతిపూర్‌కు చెందిన బి.రక్షితకు 6000/-నగదు, మేమంటో, సర్టిఫికెట్, చేనేత శాలువాతో అతిథులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ట్రినిటీ హైస్కూల్‌కు చెందిన విద్యార్థుల నృత్యాలు అందర్నీ ఆకర్షించాయి, యోగా మల్కం గేములు ప్రదర్శన అందర్నీ అబ్బురపరిచాయి. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ప్రతినిధులు డాక్టర్ యానాల ప్రభాకర్ రెడ్డి, ఆచార్య వి. సుబ్రహ్మణ్యం, ఎం. వాణి, ఎం.వి. గోనారెడ్డి, బండమీది రతంగ పాణిరెడ్డి, కె.వి.బి. కృష్ణారావు, యూ. మంజుల, డాక్టర్ బ్రహ్మారెడ్డి, డాక్టర్ అభినయ్ గుండాల, కే. శ్రీకాంత్, టీ. సురేందర్, ఏ.శివ కుమార్, G.వెంకటేశ్వర్లు, సత్యారెడ్డి, అప్పారావు, గిరిధర్, కె . సుభాష్ చంద్ర, పి . హరిదీప్ రెడ్డి, గోపాల్, సురేష్ గుప్తా, రాజేష్ బృందం - పి. పావని, జి. గోవర్ధన్, జూనియర్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు, ప్రకృతి ప్రేమికులు, ప్రకృతి వైద్యులు, ప్రకృతి రక్షకులు పాల్గొన్నారు. ప్రకృతి వైద్యులు, యోగ గురువులను ఘనంగా సన్మానించారు.

## ప్రజలు మెచ్చిన కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

శివాలయం ధ్వజస్తంభ కార్యక్రమంలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలో సాధరంగా ఆహ్వానించారు. నేరేడుచర్ల, పాలకీడు మండలాలలో సూడిగాలి పర్యటన చేసి నేరేడుచర్ల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ గ్రామానికి చెందిన వార్డు మెంబర్ కందకూరి నర్సింహరావు, ముస్లీం మైనార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ జానీమియా, అల్లంపల్లి సాయికుమార్, మహబూబ్‌అలీ, జాన్‌మీయా వారి అనుచరులు నేరేడుచర్ల మండలానికి చెందిన మేరి రాజు ఎంపీ ఉత్తమ్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న, టీపీసీసీ అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతగాని లక్ష్మమ్మ శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, ఈడుపుగంటి సుబ్బారావు, ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ ముడెం గోపిరెడ్డి, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, వెలిదండ



సరితవీరారెడ్డి,వీర్లపాటి గాయత్రి భాస్కర్, అమరబోయిన సతీష్, బాచిమంచి గిరిబాబు, జక్కుల మల్లయ్యయాదవ్, యడ్ల విజయ్, కోలపూడి యోహాన్, కుక్కడపు మహేష్, సీపీఐ నాయకులు యల్లావుల రాములు, కంబాల శ్రీనివాస్, పాలకూరి బాబు, దేవరం మల్లిశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కండ్ల ముందే అభివృద్ధి...ఆలోచించి ఓటు వేయండి

- ఎమ్మెల్యే సైదిరెడ్డి
- మేళ్ళచెర్వు మండలంలో ప్రచారంలో జననీరాజనాలు

**మేళ్ళచెర్వు,నవంబర్19,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తన హాయంలో చేసిన అభివృద్ధి పనులు కండ్ల ముందే కనబడుతున్నాయని ప్రజలంతా విజ్ఞతతో ఆలోచించి కారు గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మేళ్ళచెర్వు మండల పరిధిలోని నల్లబండ గూడెం, కప్పలతండా, దుబ్బలతండా, కందిబండ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తున్నానని, నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో రూ. 4వేల కోట్ల నిధులు తెచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. జనం మధ్య ఉంటూ నియోజకవర్గ



అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తూ 100శాతం ప్రజలకిచ్చిన హామీలు అమలు చేస్తున్నానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలకు అందిస్తున్న తనను మళ్ళీ ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. ఈ నెల 30న జరగనున్న పోలింగ్ బ్యాలెట్‌లో 5నెంబర్ కారు గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ప్రచారం నిర్వహించిన ప్రతి గ్రామంలో, తండాలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని డప్పుల చప్పుళ్ళతో కోలాటాలతో, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో



బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాసోజు శంకరమ్మ, జల్లేపల్లి వెంకటేశ్వర్లు, జిన్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఇమ్రాన్, పందిళ్ళపల్లి శంకర్‌రెడ్డి, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**చేరికలు ...** మండల పరిధిలోని కందిబండ గ్రామానికి చెందిన 10కాంగ్రెస్ కుటుంబాలు ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్ ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో పుల్లి సైదులు, కందుల శ్రీను, పాకాల వెంకటేశ్వర్లు, పోలే కృష్ణ, మెరిగ ముత్తయ్య, కోటయ్య తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లోకి చేరిక



**తిరుమలగిరి నవంబర్ 19 మనం న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కూమార్ నివాసంలో ఆదివారం మండల పరిధిలోని తొండ, ఆర్కె తండా గ్రామాలను నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఆశోక్, విజయ్, చంద్రమోహన్, నరేష్, చిరంజీవి, సంతోష్‌ల తో పాటు నూతన్‌కల్‌మండలం టిక్యా తండాకు చెందిన హస్తం పార్టీ కార్యకర్తలు పలువురు గులాబి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కిషోర్ కూమార్ పార్టీ కండువ కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## ఘనంగా ఇందిరాగాంధీ జయంతివేడుకలు



**తుంగతుర్తి నవంబర్ 19 మనం న్యూస్:** మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాయలంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో సోషల్ మీడియా, యువజన నాయకులు కొండ నాగరాజు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకలు పెద్దబోయిన అజయ్, కొండ రాజు, గంగారాజు, నరేష్, రాంబాబు, శ్రీశైలం, పరుషురామ్, లింగమల్లు, వినోద్, హుస్సేన్, రామారావు, రంగారావు, వెంకన్న, లింగయ్య, రాములు, సిద్ధిక్, సౌనయ్య, సుమన్, నరేష్, వంశీ, వెంకన్న, కరీం, నవీన్, తదితరులు పాల్గోన్నారు.

## జానయ్యపై దాడికి బిఆర్ఎస్‌కు సంబంధంలేదు

**ఆత్మకూరు(ఎం) నవంబర్ 19( మనం న్యూస్):** ఆత్మకూరు మండలంలోని గట్టికల్ గ్రామంలో బీఎస్పీ సూర్యాపేట నియోజకవర్గ అభ్యర్థి వట్టె జానయ్యపై జరిగిన దాడికి బీఆర్ఎస్‌కు ఎటువంటి సంబంధం లేదని బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు తూడి నరసింహారావు, బత్తుల రాజేంద్రప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమకు సానుభూతి అంశంగా మలచుకునేందుకు ఓ పార్టీకి చెందిన కొంతమంది ఎటువంటి సంబంధం లేని బిఆర్ఎస్‌కు లింకు పెడుతూ తప్పుడు ప్రచారం చేస్తున్న విషయాన్ని మండల బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు.

# దళితులకు అండగా ఉంటా



- ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు

**హుజూర్‌నగర్,నవంబర్19,మనంన్యూస్:** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అర్గవర్ణ పేదలు బహుజనులు మెచ్చిన బిడ్డగా ఈ ఎన్నికలలో ఆలిండియా పార్వడ్ బ్లాక్ పార్టీ తరుపున సింహం గుర్తుపై పోటీ చేస్తున్న తనకు అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. పట్టణ కేంద్రంలో పూసల కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్న అధ్యక్షతన జరిగిన దళితుల రాజకీయ ఆత్మీయ సమేళ్ళనం సభకు ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఈ ప్రాంత వాసిగా మీ బిడ్డగా ఆశీర్వధించి గెలిపించాలని ఇప్పటికే గత 3సంవత్సరాల నుండి ఓజో ఫౌండేషన్ ద్వారా హుజూర్‌నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సహాయ సేవ కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు పొందా అన్నారు. మసీద్‌లు, దేవాలయాలు, చర్చిలు, బడులలో మౌలిక వసతుల కల్పనకు ఆర్థికసహకారం, నిరుద్యోగ యువతి యువకులకు ఉచితంగా శిక్షణ, పేద కుటుం బాలకు ఆర్థికసాయం అందించానన్నారు. ఈ నెల 30న జరగనున్న ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలంతా సింహం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కుక్కల వెంకన్న, పరంగి రాములు, ముఖ్యనాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలి:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ,నవంబర్ 19(మనం న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమం కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మునగాల మండల పరిధిలోని నరసింహులగూడెం, రేపాల, సీతానగరం, విజయరాఘవపురం, జగన్నాధ పురం, కృష్ణానగర్, బరాకత్ గూడెం గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పెద్ద ఎత్తున ప్రజలు డప్పు చప్పులతో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే కెసిఆర్ మళ్ళీ రావాలని అన్నారు. మునగాల మండల ం నరసింహులగూడెంలో హత్య రాజకీయాలతో పబ్బం గడుపుకున్న నాయకులకు బుద్ధి చెప్పాలని అన్నారు. అనేక మందిని వాళ్ల రాజకీయ అవసరాల కోసం హత్య చేయించారు కాంగ్రెస్‌ని నమ్మితే మళ్ళీ చీకట్లే గడిచిన ఐదేళ్ల కాలంలో ఒక్క రాజకీయ హత్య లేకుండా శాంతియుతపాలన అందించామన్నారు. 3గంటల కరెంటన్న కాంగ్రెస్‌ను నమ్ముతారా... 24గంటల కరెంటు ఇస్తున్న కెసిఆర్‌కు ఓటేద్దామా... అభివృద్ధిని చూసి ఓటేయండి.. గత పాలకులు ఈ ప్రాంతాన్ని విస్మరిస్తే నేను భుజాన ఎత్తుకొని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నానన్నారు. ఒక్క పంట కూడా నీళ్లు లేని ఈ ప్రాంతంలో కాలేశ్వరం ద్వారా నిళ్లు అందించాం కాంగ్రెస్ అభ్యర్థికి గతంలో ఎమ్మెల్యేగా అవకాశం కల్పించాం మరి వారు చేసిన అభివృద్ధి ఎక్కడుంది.. కరోనా కష్టకాలంలో తోడుగా లేనివారు నేడు మన అభివృద్ధికి ఏం సహకరిస్తారు...ఈ కాంగ్రెస్ అభ్యర్థి ప్రజల్లో లేరు,మన ఆపదలో లేరు ఎప్పుడు మనకు కనిపించలేదు కానీ నేడు ఎన్నికలు వస్తున్నాయని వస్తున్నారన్నారు. ఆలోచించి నిర్ణయం తీసుకోండి అభివృద్ధి చేస్తున్న నన్ను ఆశీర్వదించండన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు,గ్రామ శాఖ,సర్పంచులు,ఎంపీటీసీలు,నాయకులు,కార్యకర్తల ు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌యువత 6 గ్యారంటీల ప్రచారం



### -ఎమ్మెల్యే అభ్యర్థి రాజగోపాల్ రెడ్డి గెలుపుకై ప్రచారం
### -మునుగోడు గడ్డ రాజన్న అడ్డ



**మునుగోడు నవంబర్ 19(మనం న్యూస్):** మునుగోడు మండలంలోని రావిగూడెం గ్రామంలో కాంగ్రెస్ యువ నాయకులు ఆదివారం రోజున ఇంటింటా ప్రచారం చేశారు. ప్రజలకు 6 గ్యారెంటీల గురించి వివరించారు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతుందని అని అన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. మండల నాయకులు వరికుప్పల వెంకన్న, తీగల స్వామి, ఉడుత గణేష్, ఉడుత వెంకన్న, ఉడుత శ్రవణ్, ఉడుత సైదులు, కొమ్మ సైదులు, తీగల శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు ప్రచారం:జడ్పిటిసి భారతి



**త్రిపురారం నవంబర్ 19 మనం న్యూస్:** త్రిపురారం మండలం సత్యంపహాడ్ గ్రామపంచాయతిలో గడపగడప కు కాంగ్రేస్ పార్టీ 6 gurantee కార్డ్ గురించి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రిపురారం ZPTC భారతి భాస్కర్ నాయక్ , త్రిపురారం మహిళ అధ్యక్షురాలు ధనావత్ పద్మ, చెన్నాయి పాలెం మాజీ సర్పంచ్ మైలారు శెట్టి సైదయ్య, సత్యంపహాడ్ తండా మాజీ సర్పంచ్ లు ఇస్లావత్ మోతిలాల్,ఇస్లావత్ బాలు నాయక్, మరియు సత్యంపహాడ్ గ్రామపార్టీ అధ్యక్షులు లావుడి రాంకోటి నాయక్, TPCCత్రిపురారం సోషల్ మీడియా కోఆర్డినటర్ ధనావత్ విద్యాసాగర్, వస్రాంతండా ఉపసర్పంచ్ రాజా నాయక్, గ్రామపార్టీ నాయకులు ఇస్లావత్ హనుమంతు నాయక్, లావుడి సోమణి నాయక్,ధనావత్ మంగ్త నాయక్, మెగావత్ రాముడు నాయక్, ధనావత్ సత్యవతి మరియు గ్రామ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

త్రిపురారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ఇంటింటికి ప్రచారంలి త్రిపురారం మండల కేంద్రంలో 271 వ బూతు లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొందూరు జైవీర్ రెడ్డి గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ఓటర్లకు తెలియపరుస్తూ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను మరియు నాయకులు కార్యకర్తలు ప్రచారం చేయడం జరిగింది. ఇట్టి ప్రచారంలో పడిశల నాగరాజు, పడిశల మల్లయ్య, జరిపోతుల అజయ్, ఇబ్బు, వల్లపుదాస్ సైదులు, పడిశల వెంకన్న, అనుముల మట్టయ్య, సంజీవ్, గడ్డం వెంకటేశం, యాకూబ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాల అభివృద్ధి



**కోదాడ,నవంబర్ 19(మనం న్యూస్):** కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నలమాధ ఉత్తం పద్మావతిరెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కోదాడ మండల పరిధిలోని రామలక్ష్మి పురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు అన్నెం అంజిరెడ్డి,వైఎస్ఆర్సిపి గ్రామ శాఖ అధ్యక్షులు అన్నెం సంజీవరెడ్డి,ఒకటో వార్డు మెంబర్ అన్నెం వీరారెడ్డి,ఐదవ వార్డ్ మెంబర్ తుపాకుల గురవయ్య,తుపాకుల రామయ్య, అమరబోయిన నాగేశ్వరరావు,మీసాల నాగరాజు, వీర నాగిరెడ్డి లు ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మెడలో పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కన్నా రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కొప్పుల కోటిరెడ్డి,సాగర్ రెడ్డి,సుభాష్ రెడ్డి,వెంకట్ రెడ్డి,పాపిరెడ్డి, నరసింహారెడ్డి,చిన్న వెంకట రెడ్డి, లక్ష్మారెడ్డి,పెద్ద వెంకటరెడ్డి, పాముల శంకర్ పాల్గొన్నారు.

## భారత కమ్యూనిస్టు పార్టీలోకి చేరికలు



**మర్రిగూడ, (నవంబర్ 19)మనం న్యూస్ :** మండలంలోని కొట్టాల గ్రామంలోని యువకులు మర్రిగూడ మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో డబ్బు నరేందర్,బుర్ర రామ్, మండలి నరేష్ సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఈధుల భిక్షంరెడ్డి వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి ఆయన మాట్లాడుతు సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి బూడిద సురేష్, నాయకులు బుర్ర శేఖర్,ఎరకల నిరంజన్ గౌడ్,ఆకుల రఘుమయ్య, చలం పాండురంగారావు,అల్వాల నరసింహ,ఆకుల వెంకట్రామ్, ఎలిమినేటి కార్తీష్ రెడ్డి,అయితే పాక హరికృష పాల్గొన్నారు.

## సీఎం కెసిఆర్ గారితోనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష



**త్రిపురారం నవంబర్ 19 మనం న్యూస్:** త్రిపురారం మండలంలోని దుగ్గెపల్లి గ్రామంలో గడప గడపకి ప్రచారం నిర్వహించిన నాగార్జున సాగర్ BRS పార్టీ అభ్యర్థి నోముల భగత్ సతీమణి నోముల భవాని గడప గడపకి ప్రచారంలో భాగంగా BRS ప్రభుత్వం సీఎం కెసిఆర్ గారితోనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి కొనసాగాలని అంటే ప్రజల మధ్యలో ఉండే నాయకుడు నాగార్జున BRS అభ్యర్థి నోముల భగత్‌ని భారీ మెజార్టీతో గెలిపించలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దూళిపాల రాంచంద్రయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడులు పొలాగని వెంకటయ్య, దోరెపల్లి రాములు, మండల మహిళా అధ్యక్షురాలు మద ధనలక్ష్మి, మండల మాజీ అధ్యక్షురాలు జ్యోతి,ప్రధాన కార్యదర్శి వనజా, ఉపసర్పంచ్ మోసంగి శంకర్,గ్రామ యూత్ అధ్యక్షుడు శంకర్ రెడ్డి, అర్విన‌బోయిన రవి,జొన్నలగడ్డ శ్రీనివాస్ రెడ్డి సంతోష్ యాదవ్, సీనియర్ నాయకుడు మట్టారెడ్డి, వార్డు మెంబర్ లు శివ,సతీష్, అక్కి వీరయ్య, దళిపాలా యాదయ్య, ముడి నాగయ్య,యాదయ్య, ఉంపేదర్,గ్రామ ప్రజలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## స్వాములకు నిత్యా అన్నదానం




**త్రిపురారం నవంబర్ 19 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలోని శ్రీ సాయిబాబా ఆశ్రమం నందు స్వాములకు కార్తిక మాసం పురస్కరించుకొని నిత్య అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాసరెడ్డి తెలిపారు కార్తీక మాసం మొదటి రోజు నుండి చివరి రోజు వరకు అన్ని రకాల మాలలు ధరించిన స్వాములకు మధ్యాహ్నం బిక్ష ఏర్పాటు చేయడం జరుగుతుందని అదేవిధంగా ఎవరైనా స్వాములకు బిక్ష పెట్టాలనుకున్న పూజలు నిర్వహించుకోవాలనుకున్న సాయిబాబా ఆశ్రమం నందు నిర్వహించుకోవచ్చునని అలాగే దాతలు ఎవరైనా ఉన్నా వారికి తోచిన సహాయం అందించవచ్చునని తెలిపారు ప్రతిరోజు 12 గంటల 30 నిమిషాల నుండి మూడు గంటల వరకు అన్నదానం జరుగుతుందని ఎవరైనా వచ్చి అక్కడ అన్నం తిని వెళ్ళవచ్చునని వారు తెలిపారు కార్యక్రమంలో నిర్వాహకులు రాంబాబు గురుస్వామితో పాటు ఎల్లయ్య స్వామి సుధాకర్‌రెడ్డి పుల్లారావు అన్ని రకాల మాలలు వేసిన స్వాములు పాల్గొన్నారు.

## కోదాడ నియోజకవర్గం సుందరవణంగా తీర్చిదిద్దుగా షేక్:అబ్దుల్ మాలిక్



**కోదాడ,నవంబర్ 19(మనం న్యూస్):** భారత చైతన్య యువజన పార్టీ చెరుకు గడ రైతు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే కోదాడ నియోజకవర్గంని సుందరవనంగా తీర్చిదిద్దుతానని కోదాడ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అబ్దుల్ మాలిక్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిలుకూరు మండల పరిధిలోని నారాయణపురం,భీక్య తండా,సీతారాంపురం,జానకి నగర్ తండ పలు గ్రామాల్లో ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి బీసీవై పార్టీకి మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిసివై నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ఖిల్లపై భాజపా జెండా ఎగరడం ఖాయం: ఎంపీటీసీ సభ్యురాలు ఎగిరిశెట్టి అనిత శ్రీశైలం



**చింతపల్లి నవంబర్ 19 (మనం న్యూస్):** దేవరకొండ నియోజకవర్గ భాజపా బలపరిచిన అభ్యర్థి కేతా వత్ లాలునాయక్ కు అందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి దేవరకొండ ఖిల్లపై భాజపా జెండా ఎగరవేయుటకు కృషి చేయాలని కుర్మపల్లి లిఎంపీటీసీ సభ్యురాలు ఎగిరి శెట్టి అనిత శ్రీశైలంలి అన్నారు. భాజపా నాయకుల ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం గొల్లపల్లి, ఉమ్మాపురం కుర్మపల్లి, విరాట్ నగర్, కురుమేడు తదితర గ్రామాలలో ఆదివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో ఓడించి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవడం ద్వారా కమలం గుర్తుకు ఓటు వేసి లాలునాయకుని గెలిపించాల్సిన అవసరం ఉందని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బొడ్డు శ్రీనివాస్, భాజపా సీనియర్ నాయకులు ముడిగ వెంకటయ్య యాదవ్, కేశగోనీబాల్ జంగయ్య గౌడ్, కుంచారపు క్రాంతి రెడ్డి, శ్రీరాములు, గోవిందరాజ్, కళ్యాణ్ నాయక్, మహేందర్ రెడ్డి, కడారి శివ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి: కాంగ్రెస్ పార్టీ మండల కార్యనిర్వాన అధ్యక్షుడు నర్సిరెడ్డి



**చింతపల్లి నవంబర్ 19 (మనం న్యూస్):** ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి రాజకీయ లబ్ధి కోసమే నియంతృత్వ పరిపాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో భూస్థాపితం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల కార్య నిర్వహణ అధ్యక్షుడు గుండ్లపల్లి నర్సిరెడ్డి తెలిపారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు సక్రమంగా అమలు చేయకుండా ప్రస్తుతం బీఆర్ఎస్ శ్రేణులు.. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడానికి ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే....

కెసిఆర్ నమ్మకద్రోహం చేసి అధికారంలోకి రావడం ద్వారా ప్రజలు అయోమయ స్థితిలో పడిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట కట్టుబడి ఉంటూ 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు అర్హులైన వారు పొందాలంటే కేవలం చేతి గుర్తుకే ఓటేయాల్సిన అవసరం ఉందన్నారు. దేవరకొండ అభ్యర్థి నేనావత్ బాలునాయక్ కి ఎన్నికల్లో ప్రజలందరూ సంపూర్ణ మద్దతు ప్రకటించి హస్తం గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. మహిళలకు ఉచితంగా బస్సులో వెళ్లడానికి సౌకర్యం కల్పిస్తూ, సౌభాగ్యలక్ష్మి పథకం ద్వారా డబ్బులు ఇస్తామన్నారు. రైతు సంక్షేమానికి కౌలు రైతుకు 15000 రూపాయలు, 2 లక్షల రుణమాఫీ వర్తింప చేస్తామన్నారు,

# బిఆర్ఎస్, బిజెపి పార్టీలను తరిమికొట్టాలి...

**- రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...**
**అ- ధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు...**
**- ఎన్నికల ప్రచార సభలలో కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**వలిగొండ, నవంబర్ 19 (మనం న్యూస్):** ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి పార్టీలను తరిమికొట్టాలని భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వలిగొండ మండలంలోని నరసయ్యగూడెం, ఆరూర్, జంగారెడ్డిపల్లి, అప్పారెడ్డి పల్లి, ముద్దాపురం, ఎం తుర్కపల్లి, వేములకొండ, నెమలి కాలువ గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయని, ఇక ఈ ఎన్నికల్లో ఆయనను తెలంగాణ పొలిమెరలో నుండి తరిమివేయడం ఖాయమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల కుప్పగా మార్చిన దుర్మార్గపు కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు అన్ని వర్గాల ప్రజలు సిద్ధమయ్యారని, ఇక ఆయనను ఈ ఎన్నికల్లో సాగనంపడం ఖాయమని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేపట్టే ప్రతి పనులలో అవినీతి అక్రమాలు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన ధ్వజమెత్తారు. రాష్ట్రంలో లిక్కర్, ఇసుక మాఫియా కొనసాగుతుందని ఇక కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వారి ఆటలు సాగవని అనిల్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మళ్లీ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి రావాలని కలలు కంటున్నాడని ఇక ఆయన ఎన్ని కలలుగన్న అధికారంలోకి రాడని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని, ఇక బి ఆర్ ఎస్ నాయకులు ఎన్ని ఎత్తులు వేసిన ఓటమి తప్పదని ఆయన అన్నారు. భువనగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి చేసింది ఏమీ లేదని కేవలం ఆయన సొంత ప్రయోజనాలు మాత్రమే చూసుకున్నాడని అన్నారు. నియోజకవర్గ సమస్యలపై ఏ రోజు కూడా ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మాట్లాడలేదని అలాంటి వ్యక్తికి ఓటు వేయడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తుందని, భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ఆయా గ్రామాలలో ఆయన ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, జడ్పిటిసి వాకిటి పద్మ, ఆరూర్ ఎంపిటిసి పసల జ్యోతి విజయనంద్, నాయకులు తుమ్మల యుగంధర్ రెడ్డి, పబ్బు ఉపేందర్ బోస్, పిశాటి అంజిరెడ్డి, చెమ్మయ్య, తుమ్మల శ్రీనివాస్, గరిసె రవి, బాతరాజు బాల నరసింహ, బద్దం సంజీవరెడ్డి, పాలకూరల వెంకటేశం, ఎండి అబ్దుల్ రవుఫ్, ఎస్.కె రసూల్, పులిపలుపుల రాములు, సామ చంద్రారెడ్డి పాల్గొన్నారు.

# నేడు వలిగొండలో జరుగు కేటీఆర్ రోడ్ షోను విజయవంతం చేయాలి





**వలిగొండ, నవంబర్ 19 (మనం న్యూస్):** ఈనెల 20న ఉదయం 11 గంటలకు వలిగొండ మండల కేంద్రంలో ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు రోడ్ షో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రజలు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మార్కెట్ చైర్మన్ పైళ్ళ రాజవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు కోరుతూ నిర్వహించే ఈ రోడ్ షోలో కేటీఆర్ పాల్గొంటున్నారని, ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల నుండి ప్రజలను పెద్ద సంఖ్యలో తరలించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ రోడ్ షో తొర్రూర్ క్రాస్ రోడ్ నుండి మెయిన్ రోడ్ సెంటర్ వరకు ఉంటుందని అక్కడ ఏర్పాటు చేసే కార్నర్ మీటింగ్లో తమ నాయకుడు కేటీఆర్ ప్రసంగిస్తాడని వారు తెలిపారు. అదేవిధంగా కేటీఆర్ రానున్న నేపథ్యంలో లోతుకుంట సమీపంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ స్థలాన్ని కూడా మండల నాయకులు పరిశీలించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు వంగాల వెంకన్న గౌడ్, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, వలిగొండ సింగిల్ విండో చైర్మన్ సురుకంటి వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు చిట్టెడి జనార్ధన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మామిళ్ళ రత్నయ్య, వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ పడమటి మమత నరేందర్ రెడ్డి, మహిళా నాయకురాలు మద్దెల మంజుల, నాయకులు చెరుకు శివయ్య గౌడ్, డేగల పాండరి, కొమురెల్లి సంజీవరెడ్డి, మాద శంకర్ గౌడ్, బాలశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం



**త్రిపురారం నవంబర్ 19 మనం న్యూస్** త్రిపురారం మండలం ప్రజా సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బారాస పనిచేస్తుందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ & నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఇస్లావత్ రాంచందర్ నాయక్‌లి అన్నారు. త్రిపురారం మండలం బెజ్జికల్ గ్రామంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ కి మద్దతుగా ఇంటింటికి తిరిగి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ అధికారం కోసం అడ్డదారును ఎంచుకునే కాంగ్రెస్ కు తెలంగాణలో చోటు లేదని ఆరోపించారు. నవంబర్ 30 వ తారీఖున మీరందరూ లికారు గుర్తుకులి ఓటేసి లిబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నోముల భగత్ కుమార్‌లి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుక అందించాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు BRS రాష్ట్ర నాయకులు సాధన సంపత్ కుమార్, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నరేందర్, మండల సీనియర్ నాయకులు కలకొండ వెంకటేశ్వర్లు, రైతుబంధు సమితి గ్రామ శాఖ అధ్యక్షులు బండారు ప్రసాద్,మర్రిగూడెం సర్పంచ్ బాల్తి శ్రీనివాస్, BRSV మండల ప్రధాన కార్యదర్శి నవీన్ రెడ్డి,మాజీ మండల మహిళా అధ్యక్షురాలు బైరెడ్డి కవిత, మండల యువజన నాయకులు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుంభంకు అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాం..



**బీబీనగర్: నవంబర్19, (మనం న్యూస్) :** భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని ఆశీర్వాదించి గెలిపిస్తే నిజమైన అభివృద్ధి ఏంటో చేసి చూపిస్తామని కుంభం సతీమణి కిరణ్ జ్యోతి అన్నారు. మండలంలోని జైన పల్లి గ్రామంలో ఆదివారం ఆమె ప్రచారం ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దూడల మధు గౌడ్, నాయకులు బెజ్జంకి నరేందర్ రెడ్డి, మోరిగాడి బాల నరసింహ గౌడ్, గంగరి శ్రీనివాస్, పొట్ట కరుణాకర్, మైలారం మహేష్, బెజ్జంకి అమరేందర్ రెడ్డి, మంగ రవీందర్, మోరిగాడి భాను, బత్తుల జహంగీర్, తంతరపల్లి బాలరాజ్, ఆరుముళ్ళ రాజు, దొడ్డి మహేష్, సల్ల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు బాగుండాలంటే బిజెపి అధికారంలోకి రావాలి...

**-సొంత నిధులతో డిగ్రీ కళాశాల ఏర్పాటు నా బాధ్యత...**

**-ప్రజలకు సేవచేయడానికే పోటీ చేస్తున్న...**

**- భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి**





**భువనగిరి, నవంబర్ 19 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ప్రచారంలో భాగంగా ఆదివారం అనాజిపురం, రెడ్డినాయక్ తండా, సిరివేనికుంట, బొల్లేపల్లి, ఆకుతోటబావితండా, సురేపల్లి, పచ్చర్లబొడుతండా, నాగిరెడ్డిపల్లి, నందనం గ్రామాలలో భారతీయ జనతా పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో పాల్గొని బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు బరోసా కల్పిస్తూ వరి ధాన్యానికి క్వింటాల్ కి రూ. 3,100 రూపాయలను కేటాయించారనీ, పేదలకు 10 లక్షల వరకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని, మహిళలకు ఒక శాతానికి వడ్డీ రుణాలు, బిసి ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చిందని, రైతులు ఎరువులు విత్తనాలు కొరకు 25వందల రూపాయలు కేటాయింపు, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు పంపిణీ, అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు మరియు ఇళ్లను కట్టిస్తామని చెప్పారు. 5 ఏళ్లలో లక్ష కోట్లతో బిసి అభివృద్ధి పథకం, మహిళా రైతు కార్పొరేషన్ ఏర్పాటు, ఆడబిడ్డకు భరోసా కింద 21ఏళ్లకు వచ్చే సరికి 2 లక్షల రూపాయల పథకాలతో పాటు ఇంకా ఎన్నో మంచి పథకాలు ఉన్నాయని అన్నారు. తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో స్వంత నిధులతో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని, ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, మూసి నది ప్రక్షాళన చేపిస్తానని, రుద్రెల్లీ, సంగెం , ఇంద్రియాల బ్రిడ్జి లను కట్టిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ ఇంఛార్జి కుందారపు లింగస్వామి, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, ఎస్ టి సెల్ జిల్లా నాయకులు నరేష్, భువనగిరి మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్ మరియు ఆయా గ్రామల అధ్యక్షులు బూత్ అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వేముల వీరేశం గెలుపు కొరకు ఇంటింటి ప్రచారం



**చిట్యాల, నవంబర్ 19(మనం న్యూస్ ):** నకిరేకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం గెలుపు కొరకు చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 8 వ వార్డ్ చంద్రపురి కాలనీ మరియు 2వ వార్డ్ వెంకటేశ్వర కాలనీలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గడపగడపకు తిరుగుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన, 6 గ్యారెంటీలను మహిళలకు వివరిస్తూ చేతి గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, పోకల దేవదాసు, కోనేటి కృష్ణ, కుక్కల మోహన్ , జిట్టా చంద్రకాంత్, ఏర్పుల పరమేష్, బొబ్బల రామ్ రెడ్డి, ఎండి మోబిన్, పాల శివ, బోడ స్వామి, దేశపాక రాజేష్ , జిట్ట చిన్నస్వామి, బోడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

**- బీఆర్ఎస్ జన ప్రవాహంలో కాంగ్రెస్ కొట్టుకుపోవడం ఖాయం**

**- డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి**



**యాదగిరిగుట్ట, నవంబర్ 19 (మనం న్యూస్)** ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ, కుల సంఘాల, యువజన సంఘాల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు,ఈ జన ప్రవాహంతో ఆలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ కొట్టుకుపోవడం ఖాయం అని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. ఆదివారం గొంగిడి నిలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. రాజపేట మండలం చల్లూరు కురుమ సంఘం అధ్యక్షుడి తో పాటు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు.మోటకొండూర్ హమాలీ సంఘం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,బొమ్మలరామారం గ్రామ అనికి చెందిన 150 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రాజపేట గ్రామానికి చెందిన 50 మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ముచ్చటగా మూడవసారి గొంగిడి సునీత ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని అన్నారు. కేటీఆర్ రోడ్ షోకు ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని యువకులు ఎక్కువగా హాజరుకావాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఖాళీ అవుతుందని కాంగ్రెస్ పార్టీని ఎవరు నమ్మే పరిస్థితులు లేరని, కాంగ్రెస్ పార్టీ ఎన్ని హామీలు ఇచ్చిన ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు. చల్లూరు కురుమ సంఘం అధ్యక్షులు మీసా సత్యం, మీస బాలయ్య గొట్టి రాములు గొట్టి సత్యం శెట్టి మల్లయ్య బరిగ కొండలు భాను ప్రసాద్ బిఆర్ యస్ పార్టీలో చేరారు. నల్ల ఉపేందర్ బొట్టు కుమార్ బొట్టు హరిప్రసాద్, కొర్రం ఐలయ్య కొంపల్లి హరిప్రసాద్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రీ ఆర్కే హాస్పిటల్ వారి102వ ఉచిత మెగా వైద్య శిబిరం



**భువనగిరి, నవంబర్ 19 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా ఆదివారం 102వ ఉచిత వైద్య శిబిరాన్ని బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు శ్రీ ఆర్కే హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చావా రాజ్ కుమార్ మరియు డాక్టర్ అశ్లేష దంత వైద్య నిపుణురాలు మరియు గ్రామ పెద్దలు హాజరయ్యి రోగులకు పరీక్షలు నిర్వహించి వారికి అవసరమగు మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరం నందు రోగులకు బిపి, షుగర్, న్యూరోపతి, బిఎండి, పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరం నందు 200 మందికి పరీక్షలు నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలియజేశారు.

## ఆర్యవైశ్య,రెడ్డి కార్పొరేషన్లు నల్లగొండ వేదికగా ప్రకటించాలి: వనమా వెంకటేశ్వర్లు



**చిట్యాల, నవంబర్ 19(మనం న్యూస్ ):** రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మా ఆర్యవైశ్య, రెడ్డి లలోని నిరుపేదలకోసం తెలంగాణ ప్రభుత్వం ఆర్య వైశ్యరెడ్డి కార్పొరేషన్లు ఇస్తామని చెప్పి యేండ్లు గడుస్తున్నా ఇప్పటికి వైశ్య, రెడ్డి కార్పొరేషన్ లు తప్ప అన్ని కులాల కార్పొరేషన్ లు ఇవ్వటం తో మా రెండు కులాల నిరుపేదలు భాధతో ఉన్నారు. ఇప్పటికైనా నల్లగొండలో జరుగు మీటింగ్ లో వైశ్య, రెడ్డి కార్పొరేషన్ లు ప్రకటించి ప్రతిపక్షాల విమర్శలు తిప్పికొట్టి, రాబోవు ఎన్నికల్లో మా పూర్తి మద్దతూ పొందాలని విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు అని అన్నారు.

## కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన వెల్వర్తి గ్రామ వార్డు సభ్యులు



**వలిగొండ, నవంబర్ 19(మనం న్యూస్):** వలిగొండ మండలం వెల్వర్తి గ్రామపంచాయతీ వార్డ్ సభ్యులు ఐదుగురు ఆదివారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో 1 వ వార్డు మెంబర్ బుడిగే కళమ్మ, 3 వ వార్డు సభ్యులు గన్నెబోయిన కవిత, 4 వ వార్డు సభ్యులు పరకాల కవిత వెంకటేశం, 7 వ వార్డు సభ్యులు వేముల విజయలక్ష్మి వెంకట నరసింహ, 8 వ వార్డు సభ్యులు గుర్రాల రాములు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా వైయస్సార్ పార్టీ మండల అధ్యక్షుడు బూడిద జహంగీర్, మాజీ వార్డ్ మెంబర్ గుర్రాల లక్ష్మమ్మ పార్టీ లో చేరారు. వీరందరికీ అనిల్ కుమార్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. తామంతా కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామని వారు స్పష్టం చేశారు.

## ఎస్ఆర్ టీచర్లకు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డు



**నల్లగొండ నవంబర్ 19( మనం న్యూస్)** ఎస్ఆర్ విద్యా సంస్థల్లో ఉపాధ్యాయులకు ప్రతిష్టాత్మక లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డులు వరించాయి. నల్లగొండ మండలం చర్లపల్లిలోని ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ అకాడమీలో సైన్స్, సోషల్ టీచర్లుగా విధులు నిర్వహిస్తున్న రాపోలు శ్రీజగణేష్, సయ్యద్ షబానాలకు లైఫ్ టైమ్ అచీవ్మెంట్ 2023 సంవత్సరానికి గాను ఉత్తమ ఉపధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ అవార్డును ఆదివారం విజయవాడలో ప్రదానం చేశారు. వీరిని ఎస్ఆర్ నల్లగొండ క్యాంపస్ జోనల్ ఇంచార్జి దోనాల శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్, ఏఓ సరితారెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు



**నాగార్జునసాగర్ నవంబర్ 19 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీలోకి వలసలురోజు రోజుకు ఊపందుకుంటున్నాయి. ఎన్నికల వాతావరణం వేడెక్కుతున్న కొద్ది బిఆర్ఎస్ పార్టీ నుంచి కప్పదాట్లు ఎక్కువయ్యాయి. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆ పార్టీలోకి క్రమంగా వలసలు భారీగా పెరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే కొందరు ముఖ్య నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరి క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. మరి కొందరు త్వరలోనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునేందుకు సన్నద్ధమవు తున్నట్టు తెలుస్తోంది. అయితే ఆదివారం నందికొండ మున్సిపాలిటీకి చెందిన 10వ వార్డ్ కౌన్సిలర్ తిరుమల కొండ మోహన్ రావు, 9 వార్డ్ కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ, 6 వార్డ్ కౌన్సిలర్ నాగరాణివిక్రమ్ ఆధ్వర్యంలో 8 వ వార్డు 10 వార్డు కార్యకర్తలు మత్స్యకారులకు చెందిన 80 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి తిరుమల కొండ మోహన్ రావు సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు వీరికి కుందూరు జైవీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు ఓర్సు నరసింహా రావు, తిరుపతి వెంకటేశ్వర్లు, దేరంగుల కృష్ణ, భాను, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ

**-బిఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ఏర్పాట్లు**

**-భారిగా జనసమీకరన చేస్తున్న నాయకులు**

**-ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీ బడుగుల, ఎమ్మెల్యే చిరుమర్తి, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్**



**నకిరేకల్, నవంబర్ 19,(మనం న్యూస్):** బిఆర్ఎస్ అధినేత, సీఎం కేసిఆర్ రేపు నకిరేకల్ నియోజకవర్గంలో పర్యటించను న్నారు. సోమవారం మధ్యాహ్నం 1 గంటలకు జరగనున్న ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కెసిఆర్ పాల్గొని,ప్రసంగించనున్నారు. అందుకోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్ లో సభ స్థలంతో పాటు ,పార్కింగ్, ఇతర సౌకర్యాల కోసం విశాలమైన ప్రదేశాన్ని ఎంపిక చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు సభకు స్వచ్ఛందంగా తరలివచ్చే సంకేతాలు కనిపిస్తుండడంతో అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివారం సభ స్థలాన్ని, పార్కింగ్ ప్రదేశాలను ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య, జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి ,రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ పరిశీలించారు.

## కోమటిరెడ్డి గెలుపు కోరుతూ సైకిల్ యాత్ర చేపట్టిన అబ్రార్ హాశ్మీ



**నల్గొండ నవంబర్ 19 (మనం న్యూస్):** నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపు కోరుతూ ప్రముఖ సామాజిక కార్యకర్త సయ్యద్ అబ్రాహ్మద్ హాష్మి సైకిల్ యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో తమ సైకిల్ యాత్ర కొనసాగుతుందని అన్నారు. అంతకుముందు సైకిల్ యాత్రను ప్రముఖ న్యాయవాది ఎండి మసూద్ అలీ, మాజీ కౌన్సిలర్ ఎండి ఇంతియాజ్ అలీ, నేషనల్ షరీఫ్ లు ప్రారంభించారు.

# ప్రజాస్వామిక పరిపాలన అందిస్తాం:పద్మావతిరెడ్డి

**కోదాడ,నవంబర్ 19(మనంన్యూస్)** బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు పూర్తి స్థాయి ప్రజాస్వామిక పరిపాలన అందిస్తామని కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పద్మావతి రెడ్డి అన్నారు. చిలుకూరు మండల పరిధిలోని కొత్త కొండాపురం, పాత కొండాపురం, జానకి నగర్ తండ, దుదియా తండ,శీతల తండా గ్రామాలలో లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరో 25 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. తక్షణమే 6గ్యారెంటీ లు అమలు చేస్తామన్నారు. మహా లక్ష్మీ పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ 2500 అందిస్తామని, అదేవిధంగా రూ 500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రైతు భరోసా ద్వారా ప్రతి ఏటా రైతులకు,కౌలు రైతులకు ఎకరానికి రూ 15000, వ్యవసాయ కూలీలకు రూ 12000, వరి పంటకు క్వింటాలుకు రూ 500 బోనస్ ఇస్తామన్నారు. గృహ జ్యోతి ద్వారా ప్రతి కుటుంబానికి 200యూనిట్ల ఉచిత



విద్యుత్ ఇస్తామన్నారు. ఇళ్లులేని వారికి ఇంటి స్థలం మరియు రూ 5లక్షలు, ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటిస్థలం ఇస్తామన్నారు. యువ వికాసం ద్వారా విద్యార్థులకు రూ 5లక్షల విద్యా భరోసా కార్డు,ప్రతి మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్



మంజూరు చేస్తామన్నారు. చేయూత ద్వారా రూ 4000నెల వారి పెన్షన్,10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ భీమా కల్పిస్తామన్నారు. ప్రచార కార్యక్రమంలో వందలాది మంది నాయకులు,కార్యకర్తలు పాల్గొని ఇంటింటికి గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారన్నారు. అనంతరం స్థానిక దేవాలయాల్లో పద్మావతి రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు,ఎంపీటీసీలు,మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు. పాల్గొన్నారు.

## లప్ప నాయక్ తండ ప్రజలు బీఆర్ఎస్ వైపే: గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, నవంబర్ 19 (మనం న్యూస్)** యాదగిరిగుట్ట మండలంలోని లప్ప నాయక్ తండా గ్రామ ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటున్నామని గ్రామ గ్రామం బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట మండలంలోని లప్ప నాయక్ తండాలో భూ నిర్వాసితులకు సరైన న్యాయం జరిపిస్తామని హామీ ఇవ్వడంతో లప్ప నాయక్ తండ గ్రామ ప్రజలు చేరారు. ఈ సందర్భంగా గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని అన్నారు. బస్వాపూర్ రిజర్వాయర్ లో మునిగినటువంటి భూ నిర్వాసితులకు సరైన న్యాయంతో పాటు వారికి 200 గజాల ప్లాటు డబల్ బెడ్ రూమ్ కట్టించే బాధ్యత గొంగిడి సునీత తీసుకుంటుందని దీంతో గ్రామ ప్రజలు బీఆర్ఎస్ వైపు ఉన్నారని అన్నారు.

## బత్తుల లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిస్తాం..!

**-సీపీఎం, బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరిక..!**

**-మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి**



**మిర్యాలగూడ నవంబర్ 19 (మనం న్యూస్):** మిర్యాలగూడ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన బత్తుల లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి అన్నారు. ఆదివారం సిపిఎం కౌన్సిలర్ అబ్దుల్ ఘని, బీఆర్ఎస్ కౌన్సిలర్ జావేద్, మాజీ కౌన్సిలర్లు ఆలగడప గిరిధర్, యాదగిరి సహా పలువురు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కుందూరు జానారెడ్డి మాట్లాడారు. ఈ నెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ రాష్ట్ర కార్యదర్శి రఘువీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపుకు సహకరించండి



**వలిగొండ, నవంబర్ 19 (మనం న్యూస్):** వలిగొండ మండలంలోని మల్లేపల్లి గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ, యూత్ కాంగ్రెస్ మరియు బూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీ స్కీములకు సంబంధించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వెంటనే ఈ పథకాలు అమలు చేస్తుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈసారి మన ఊరి బిడ్డ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు బండి నరసింహ, ఉపాధ్యక్షులు ఈతాప శ్రీశైలం, మల్గా పాండు, బండి సత్యనారాయణ, యూత్ సభ్యులు కోలరాశి బిక్షపతి, కోకల హరీష్, భాతరాజు నరసింహ, వార్డు మెంబర్ ఈతాప నరసింహ, ఎంపీటీసీ రాజు, సీనియర్ నాయకులు రేగు శ్రీనివాస్, మల్గా రాములు మరియు బూతు సభ్యులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హాస్టల్లో బియ్యం అమ్ముకున్న చరిత్ర కూసుకుంట్లది:రాజగోపాల్‌రెడ్డి



**చండూరు-నవంబర్ 19(మనం న్యూస్):** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మునుగోడు కాంగ్రెస్ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం గట్టుప్పల్ మండలంలోని వెల్మకన్య, శేరిగుడం, తెరటపల్లి, నామాపురం, గట్టుప్పల్ గ్రామలల్లో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. 1200 మంది యువకులు ఆత్మహత్య చేసుకుంటే చలించిన సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని రాష్ట్రం వచ్చాక అప్పులు చేసి అందరి జీవితాలను కేసీఆర్ ఆగం చేసాడన్నారు. మునుగోడు ప్రజల అభివృద్ధి కోసం వారి బాగు కోసం రాజీనామా చేసి కొట్లాడనాని అన్నారు. నాకు పదవులు ముఖ్యం కాదు నా ప్రాణం మునుగోడు ప్రజలు నా ప్రజల కోసం ఏదైనా చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే అయ్యేది ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి పదవులు అనుభవించడానికి కాదన్నారు. పేద ప్రజలకు సహాయం చేసిన తృప్తి.. ఏ ఎమ్మెల్యే పదవిలో ఏ మంత్రి పదవిలో కూడా లేదన్నారు. మునుగోడులో ఏ మహిళను కదిలించిన ఏదో ఒక బాధ ఏదో ఒక కష్టం ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

# రిటైర్డ్ పోలీసు సంఘం కార్యాలయం ప్రారంభించిన ఎస్పీ

- పోలీసు అంతా ఒక కుటుంబం
- ఎలాంటి సమస్య వచ్చిన నేరుగా సంప్రదించండి



**సూర్యాపేట, నవంబర్19(మనం న్యూస్):** పోలీసుశాఖలో సుదీర్ఘకాలం పని చేసి ప్రజలకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన సిబ్బంది జిల్లాలో రిటైర్డ్ పోలీసు వెల్ఫేర్ అసోసియేషన్ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వీరు సంఘం కార్యకలాపాల కోసం జిల్లా కేంద్రం ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద సిబ్బంది సొంత స్థలంలో స్వతహాగా ఏర్పాటు చేసుకున్న తాత్కాలిక భవనాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగం నుండి రిటైర్డ్ అయినా మీ సేవలు గుర్తించదగినవాన్నరు. రిటైర్డ్ అనేది వయసుసకే కాని మనసుకు కాదు, సమాజికి సేవలు ముందు ఉండడం అభినందీనయన్నారు. పోలీసు అంతా ఒక కుటుంబం మీకు ఎలాంటి సమస్య వచ్చిన నేరుగా సంప్రదించడని తెలిపారు. సంఘం శాశ్విత భవనం ఏర్పాటుకు కృషి చేస్తాన్నాని తెలిపారు. సంఘం కార్యాలయం నందు అధ్యక్ష, కార్యదర్శులను అభినందించారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రిటైర్డ్ ఏఎస్ఐ రంగారెడ్డి, కార్యదర్శి రిటైర్డ్ ఎస్ఐ అబ్దుల్లా, కోశాధికారిగా రిటైర్డ్ ఏఎస్ఐ కోటయ్య, వ్యవస్థాపక సభ్యులు కృష్ణారెడ్డి నీయమితులైనారు. రిటైర్డ్ సిబ్బంది డీఎస్పీ పెంచలయ్య, సీఐ భాస్కర్‌రావు, ఏఎస్ఐ గఫూర్, హుస్సేన్, రషీద్‌ఖాన్, ఏఎస్ఐ శంకర్‌గౌడ్, అమృతారెడ్డి, బాలకృష్ణ, వెంకటయ్యసభ్యులుగా ఉన్నారు. సంఘం స్థాపనకు స్వచ్ఛంద విరమణ పొందిన ఏఎస్ఐ కృష్ణారెడ్డి కృషి చేశారు. ఈసమావేశం నందు సూర్యాపేట సబ్ డివిజన్ డీఎస్పీ నాగబూషణం, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచందర్‌గౌడ్, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఐ నారాయణ, రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి



**జాజిరెడ్డిగూడెం, నవంబర్19(మనం, న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని బహుజన్ సమజ్ పార్టీ నియోజకవర్గ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బొడ్డు కిరణ్ అన్నారు. ఆదివారం జాజిరెడ్డి గూడెం మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం జాజిరెడ్డి గూడెం మండల అధ్యక్షుడు చెరుకుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించా రు. ఈసందర్భంగా బొడ్డు కిరణ్ మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ పేద ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా వారికి సకల సామాజిక రంగాలలో మార్పు దిశగా ప్రయాణిస్తున్న ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీన్నారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ స్కూల్ పేద ప్రజలకు ఉచిత వైద్యం నిరుపేదలకు ఎకరం భూమి అందించే దిశగా మహనీయుల పేర్లతో కాన్షిరాం యువ సర్కార్ షేక్‌బంద్‌కి బహుజన రైతు బీమా దొడ్డి కొమరయ్య భూమి హక్కు చిట్యాల ఐలమ్మ మహిళా పూలే విద్యా జీవన ఇలా మహనీయుల ఆశయాలను బహుజన సమాజ్ పార్టీ రాజ్యాధికారంలకు వచ్చిన వెంటనే నెరవేరస్తారని చెప్పారు. ఇంకా ఈయొక్క కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు కొంగరి బాలరాజ్ ,కొంపెల్లి రాజ్ , వేముల లక్ష్మణ్, సరి మహేష్, బత్తుల మనోహర్, బత్తుల పిచ్చయ్య, బొడ్డు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ ప్రభుత్వంలోనే తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి



**పెన్‌పహాడ్, నవంబర్19(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటేనే రాష్ట్రంలో అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని బీఆర్ఎస్ పార్టీ వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాయిమ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి సూర్యాపేట బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుంటకండ్లజగదీష్‌రెడ్డికి మద్దతుగా మండల కేంద్రాల్లో ఇంటింటికి ప్రచారం చేశారు. ఆనంతరంఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా వికలాంగులకు రూ. 4000వేల రూపాయలు పెన్షన్ ఇచ్చి తమ గౌరవాన్ని పెంచి సమాజంలో తలెత్తుకునేల ఏకైక వ్యక్తి సీఎం కేసీఆర్‌న్నారు. రాష్ట్రంలో ఉన్న వికలాంగులు మొత్తం సీఎం కేసీఆర్ వైపే ఉన్నారని సూర్యాపేటకు ఎందరో ఎమ్మెల్యేలు వచ్చిన చిన్న అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. తొమ్మిది సంవత్సరాలలో అభివృద్ధి అంటే ఎంటో చేసి చూపించిన ఏకైక వ్యక్తి జదీష్‌రెడ్డిన్నారు. ఈకార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులు మల్లారెడ్డి, వెంకన్న, బీఆర్ఎస్ జిల్లా నాయకులు తూముల ఇంద్రసేనరావు, మైనార్టీసెల్ మండల అధ్యక్షుడు షేక్ మస్తాన్, హుస్సేన్, రవి, కోఆప్షన్ సభ్యులు రఫీ, గ్రామశాఖ ఒగ్గు గోపి, బోల్లేదు వినోద్, రాధ, కృష్ణ, బంటు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దు



**- ఎమ్మెల్యే భగత్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి**

**హాలియా, నవంబర్ 19(మనం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని బిఆర్ఎస్ సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని బీజేవైఎమ్‌కు చెందిన 100 మంది యువకులు, పెద్దవూర మండలం కేకే తండా నుండి కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ సక్రునాయక్, రమావత్ వేణునాయక్, పెద్దవూర మండలం గర్నెకంట గ్రామం నుంచి బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన 10 కుటుంబాలు, అనుముల మండలం మార్లగడ్డ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరగా వారికి నోముల భగత్, ఎంసీ కోటిరెడ్డిలు పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గానికి జానారెడ్డి చేసింది ఏమీ లేదని విమర్శించారు. పార్టీలో చేరిన వారిలో బీజేవైఎమ్ నాయకులు మేకల సతీష్, శేఖర్, వాడపల్లి విజయ్, సింగారపు శ్రీనివాస్, మట్టపల్లి శివ, మర్రి వెంకటయ్య, కొడిమల్ల గోవరనాచారి, మర్రి లక్ష్మణ్, పగుళ్ల కిరన్, శివ, శంకర్, హరీష్, పరమేష్, కొండలు, శ్రీను ఎల్లయ్య, ఈశ్వర్ తదితరులు చేరారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షుడు రవినాయక్, మల్లిఖార్జున్‌నాయక్, బాలాజీ నాయక్, బణావత్ శంకర్, ముడావత్ లక్ష్మణ్, నాగిరెడ్డి, నడ్డి హాలిమ్మరామాంజనేయులు బాణాల నాగేశ్వర్‌రావు, పిల్లి కొండలు, బాణాల పవన్, సతీష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీ ఓటు మీ హక్కు ఓటును అమ్ముకోవద్దని బాలుడు ప్రచారం




**నల్గొండ-నవంబర్ 19 (మనం న్యూస్):** నల్గొండ పట్టణంలోని నల్గొండ పబ్లిక్ స్కూల్లో యూపీపి చదువుతున్న అభిజయ్ ప్లకార్డులు పట్టుకొని ఓటు హక్కును ప్రచారం చేపట్టారు. ప్లకార్డుల మీద నీ ఓటు నీ హక్కు నీ ఓటును అమ్ముకోవద్దని రాసి ఉంది. ఇది చూసిన ఉపాధ్యాయులు, స్థానికులు అభిజయ్ ను అభినందించారు.

# ఘనంగా ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి



**నల్గొండ నవంబర్ 19( మనం న్యూస్)** ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి సందర్భంగా నల్గొండ టౌన్ లోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ కళాశాల బాలికల ఆశ్రమంలో విద్యార్థులకు ఝాన్సీ లక్ష్మీ జీవిత చరిత్ర గురించి వివరించారు, ఈ సందర్భంగా సామాజిక కార్యకారిణి నందిని మాట్లాడుతూ ప్రతి ఒక్కరం ఝాన్సీ లక్ష్మీబాయిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా చిన్నారి ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో అందర్నీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ హెచ్ డబ్ల్యు ఓ మంగమ్మ గారు, రాధ , శ్రీకాంత్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్‌కు ఓటు వేయండి

**-బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలశ్రీనివాస్**



**అడవిదేవులపల్లి, నవంబర్ 19, (మనం న్యూస్ ):** అన్ని వర్గాల ప్రజల అభివృద్దె కాంగ్రెస్ లక్ష్యమని అభివృద్ధి సంక్షేమం కోసం కాంగ్రెస్ కు ఓటు వేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిలశ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని మహిసాశురమర్ధిని ఆలయంలో బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ ఆర్) గెలుపుకై కాంగ్రెస్ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించినారు. అనంతరం అమ్మవారి ఆలయంను ఉడి బయలుదేరి ఇంటింటికి ప్రచారం నిర్వహించినారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోను కాంగ్రెస్ శ్రేణులు వివరిస్తూ కరపత్రాలు అందజేసి హస్తం గుర్తు పై ఓటు వేసి మిర్యాలగూడ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్ )ని అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థి చినారు. ఈ కార్యక్రమంలో రమావత్ బాలునాయక్, బండి నాగేశ్వరావు, మల్లికార్జున్, పసుపు లేటి శ్రీను, బండి నరసింహరావు, పాశం లక్ష్మయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి తోనే అభివృద్ధి సాధ్యం

**- చల్ల శ్రీలతరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలి**




**హుజూర్ నగర్,నవంబర్19,మనంన్యూస్:**భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్అభ్యర్థి చల్ల శ్రీలత రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని పట్టణంలోని 225 వార్డు ఇన్చార్జి దేనుమకొండ శశికళ ఆధ్వర్యంలో ఆదివారంజోరుగా ప్రచారం నిర్వహించారు బిజెపి పార్టీతోనే నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని బిజెపి పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చాలా అద్భుతంగా ఉందని వాటిలోని సంక్షేమ పథకాలను అమలు చేసే పూర్తి బాధ్యత బిజెపి పార్టీ తీసుకుంటుందన్నారు మీ అమూల్యమైన ఓటు కమలం పువ్వు గుర్తుపై వేసి శ్రీలత అక్కను భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు బిజెపి సంక్షేమ పథకాలను ఓటర్లకు అర్థమయ్యేలా వివరించారు ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్చార్జి చెరుకు రోశయ్య దేనుమకొండ రామరాజు లలితమ్మ తదితరులు ఉన్నారు..

## 24 గంటలు ఫ్రీ కరెంట్ బీఆర్ఎస్ తోనే సాధ్యం..!: బీఆర్ఎస్ అభ్యర్థి భాస్కరరావు



**మిర్యాలగూడ నవంబర్ 19 (మనం న్యూస్) :** రైతాంగానికి 24 గంటల ఫ్రీ కరెంట్, గృహ, పరిశ్రమల నిర్వహణకు నిరంతర విద్యుత్ సరఫరా బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని మిర్యాలగూడ బీఆర్ఎస్ అభ్యర్థి నల్లమోతు భాస్కరరావు అన్నారు. ఆదివారం మాడుగులపల్లి మండలం, పాములపహాడ్, పోరెడ్డిగూడెం, గుర్రప్పగూడెం, బొమ్మకల్, ఆగా మోత్కూర్, చిరుమర్తి గ్రామాల్లో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, రాష్ట్ర నాయకులు అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో మిర్యాలగూడ నియోజక వర్గం గణనీయ అభివృద్ధి సాధించిందన్నారు. మాడుగులపల్లి మండలం లో చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అదేవిధంగా అన్ని పల్లెలో సీసీ రోడ్లు, ప్రధాన గ్రామాలకు బీటీ రోడ్లను వేసినట్లు తెలిపారు. ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి అధికారంలో తెచ్చేందుకు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నియోజకవర్గ ప్రజలను కోరారు. అదే విధంగా వేములపల్లి మండలం పరిధిలోని రావువారిగూడెం, ఎస్ ఎస్పీ క్యాంప్ నుంచి వివిధ పార్టీల వారు బీఆర్ఎస్ లో చేరగా వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, కోటిరెడ్డి, అఫ్జల్, కనకా రెడ్డి, సైదులు తదితరులున్నారు.

**కేటీఆర్ రోడ్ షోను సక్సెస్ చేయాలి..!**

నేడు మిర్యాలగూడ పట్టణంలోని మధ్యాహ్నం 1గంటకు హనుమాన్ పేట నుంచి రాజీవ్ చౌక్ వద్దకు వరకు జరిగే పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రోడ్డు షోను పార్టీ శ్రేణులు సక్సెస్ చేయాలని అభ్యర్థి భాస్కరరావు కోరారు. నియోజకవర్గం గురించి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

## ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి..!

**– మిర్యాలగూడ సిపిఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**



**మిర్యాలగూడ నవంబర్ 19 (మనం న్యూస్):** చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకలను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని మిర్యాలగూడ సిపిఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని ఉల్సాయిపాలెం, మొలక్కచర్ల, చింతచెట్టుతండా, బాల్నేపల్లి, చిట్యాల, గోనియా తండా, చంప్లా తండా, కొత్త నందికొండ, జీలకర్రకుంట తండా, అడవిదేవులపల్లి, ముదిమాణిక్యం గ్రామాల్లో ప్రచార నిర్వహించారు. ప్రతి గ్రామంలో తండాల్లో మంగళ హారతులతోమహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని ప్రజలను కోరారు. మిర్యాలగూడ నియోజవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తరపున పారిశ్రామికవేత్తలు పోటీలో ఉన్నారు వారిని గెలిపిస్తే కాంట్రాక్టర్ల కోసం పనిచేస్తారని తాను గెలిస్తే అట్టడుగు వర్గాల వారి కోసం పనిచేస్తను అని హామీయిచ్చారు. తను జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతకు కృషి చేశానని తెలిపారు.అడవిదేవులపల్లి మండల ఏర్పాటుకు ప్రజలతో కలిసి పోరాడి సాధించాం అని అన్నారు. పేదల కోసం, దళిత గిరిజనుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం,విద్యార్థి యువజన హక్కుల కోసం, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు వేతనాలు పెంపు కోసం గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు పెంపు కోసం, కార్మిక కర్షక వర్గాల వారికోసం, వారి హక్కుల కోసం ఎర్ర జెండా నిరంతరం పోరాడుతుందని అన్నారు. బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఏనాడు పేదల కోసం పోరాడ లేదన్నారు. గత ఎన్నికల్లో కేసరిచ్చిన హామీలు ఏ ఒక్కటి సక్రమంగా అమలు కాలేదు అన్నారు.ఈనెల 30న జరిగే ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ కార్యదర్శి శ్రీరాములు నాయక్, మండల కార్యదర్శి జఠంగ సైదులు, కుర్ర సైదా నాయక్, సీనేని రాంబాబు, రామాంజి, శివ నాయక్, కోటిరెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నించే గొంతుకలను గెలిపించండి

**– మిర్యాలగూడ సిపిఐ(ఎం) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి**





**అడవిదేవులపల్లి, నవంబర్ 19, (మనం న్యూస్):** చట్టసభల్లో ప్రశ్నించే గొంతుకలను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించాలని మిర్యాలగూడ సిపిఐ(ఎం ) అభ్యర్థి జూలకంటి రంగారెడ్డి అన్నారు. ఆదివారం అడవిదేవులపల్లి మండల పరిధిలోని ఉల్సాయిపాలెం, మొలక్కచర్ల, చింత చెట్టుతండా,బాల్నేపల్లి, చిట్యాల, గోనియా తండా, చంప్లా తండా, కొత్త నందికొండ, జీలకర్ర కుంట తండా, అడవిదేవుల పల్లి, ముది మాణిక్యం గ్రామాల్లో ప్రచార నిర్వహించారు. ప్రతి గ్రామంలో తండాల్లోమంగళ హారతుల తో మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే కమ్యూనిస్టులను గెలిపించాలని ప్రజలను కోరారు. మిర్యాలగూడ నియోజవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల తరపున పారిశ్రామికవేత్తలు పోటీలో ఉన్నారు వారిని గెలిపిస్తే కాంట్రాక్టర్ల కోసం పనిచేస్తారని తాను గెలిస్తే అట్టడుగు వర్గాల వారి కోసం పనిచేస్తను అని హామీయిచ్చారు. ఈనెల 30న జరిగేఎన్నికల్లోసుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసిగెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘ కార్యదర్శి శ్రీరాములు నాయక్, మండల కార్యదర్శి జఠంగ సైదులు, కుర్ర సైదా నాయక్, సీనేని రాంబాబు, రామాంజి, శివ నాయక్, కోటిరెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోకండి... పనిచేసే ప్రభుత్వానికే పట్టం కట్టండి...



**భువనగిరి, నవంబర్ 19 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైల శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఇద్దరు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా పైళ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి కేసీఆర్ చేశారని అన్నారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో గ్రామాలలో సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారని బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే గ్రామాలు అభివృద్ధి చెందాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్, రైతుబంధు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్రెడ్డి, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, కుతాడి సురేష్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందాలంటే బిఆర్ఎస్‌కు ఓటు వేయండి



**అడవిదేవులపల్లి, నవంబర్ 19, (మనం న్యూస్ ):** అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు, గ్రామాలు అభివృద్ధి జరగాలంటే బి ఆర్ ఎస్ కు ఓటు వేయలని జిలకరకుంట సర్పంచ్ కుర్ర ఫకీరా అన్నారు. అభివృద్దె భాస్కర్ రావు లక్ష్యమని అభివృద్ధి సంక్షేమం కోసం మిర్యాలగూడ నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి నల్లమోతూ భాస్కర్ రావు ను కారు గుర్తు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించలని కోరినారు.ఆదివారం మండల పరిధిలోని జిలకరకుంట తండా గ్రామంలో సర్పంచ్ కుర్ర ఫకీరా ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించినారు. ఈ కార్యక్రమం లో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలి



**హుజూర్ నగర్, నవంబర్19, మనం న్యూస్:** హుజూర్నగర్ నియోజకవర్గ శాసన సభ్యుడిగా పోటీ చేస్తున్న. ఉత్తమ్ కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం బూత్ నెంబర్ 223లో ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాన్ని ఓటర్లకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బూత్ కమిటీ ఎండిరఫ్బాబా,నాగ, ఎస్కేమోహిన్, నాగమణి, అలేఖ్య, ఈశ్వరి, భాష, పద్మ, ధనలక్ష్మి, స్వాతి, సభ్యులు పాల్గొన్నారు..

## గులాబీ గూటికి భారీగా చేరికలు

**భువనగిరి, నవంబర్ 19 (మనం న్యూస్) :**భువనగిరి పట్టణంలో గల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీబీనగర్ మండల్ చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన 40 మంది వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బీబీనగర్ మండలం గుర్రాల దండి గ్రామానికి చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి, మరియు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డిల సమక్షంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ళ శేఖర్ రెడ్డి చేస్తున్న మంచి పనులకు తమవంతుగా అండగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు రచ్చ శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## పొమ్మనలేక పొగ పెడుతున్నారు

**– తెలంగాణ ఉద్యమకారుడు బీఆర్ఎస్ సీనియర్ నాయకులుఎరుకల హేమేంధర్ గౌడ్**



**యాదగిరిగుట్ట,నవంబర్ 19 (మనం న్యూస్)** రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో 20 సంవత్సరాలుగా ముఖ్య మంత్రి కేసీఆర్ తెలంగాణ కోసం ఏ ఆదేశం ఇస్తే ఆ ఆదేశం ప్రకారం ఉద్యమాలు చేస్తూ ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నామని, యాదగిరిగుట్ట మునిసిపల్ కౌన్సిలర్ గా గెలిచిన మాకు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ మహేందర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ పదవిని ఇవ్వడం జరిగిందని, వారు నాపై ఉంచిన నమ్మకాన్ని కాపాడుతూ చైర్మన్ పదవికి వన్నె తెచ్చే విధంగా ప్రవర్తించుకున్నానని నాపై కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు అవిశ్వాస తీర్మానం పెడితే వారికి మద్దతుగా నిలిచారని, ఇతర కారణాలు చూపుతూ నాపై కక్ష సాధింపు చర్యలు చేస్తున్నారని మేము విసిగి వేసారితున్నామని యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ అన్నారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ సొంత పార్టీ వారే కక్ష సాధింపు చర్యలకు దిగుతుండడంతో విసిగి వేసారి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయాలని నిర్ణయానికి రావడం జరిగిందని ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తమకు ఫోన్ చేయడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, హరి శంకర్ గౌడ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తమతో ఫోన్లో మాట్లాడడం జరిగిందని, మీ సమస్యను చర్చల తోటి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించడం జరిగిందని, అందుకే మా యొక్క నిర్ణయాన్ని మార్చుకోవడం జరిగిందని అన్నారు. మున్సిపల్ చైర్మన్ గా ఉన్న మమ్మలని పొమ్మన లేక పొగ పెడుతున్నారని దీంతో మేము బీఆర్ఎస్ పార్టీ కి దూరంగా ఉంటున్నామని ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి మంచి మనసుతో తమ సమస్యలను పరిష్కరించి తమను అక్కున చేర్చుకుంటే మేము బీఆర్ఎస్ పార్టీని వీడే ప్రసక్తే లేదని అన్నారు. బీఆర్ఎస్ ఉద్యమ నాయకుడు సీనియర్ నాయకుడు ఎరుకల హేమేంధర్ గౌడ్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీకి సేవ చేస్తున్నానని పార్టీలో ఉంటూ పార్టీ ఆదేశాలకు కట్టుబడి పని చేస్తున్నానని కొందరు మాటలు విని తమను వేధింపులకు గురి చేస్తున్నారని, మేము ఎవరి కి భయపడే వ్యక్తులం కాదని ఎలాంటి ప్రలోభాలకు లొంగమని పార్టీకి కట్టుబడి ప్రజా శ్రేయస్సు కోసమే పనిచేస్తున్నామని ప్రజల కష్టాలే తమ కష్టాలుగా భావించి ఉన్నదాంట్లో ప్రజలకు సేవ చేస్తున్నామని మా కు ఎలాంటి అవినీతి మచ్చ లేదని అయినా సొంత పార్టీ నాయకులే మమ్మల్ని వేధించడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఎమ్మెల్యే నుండి ఎలాంటి హామీ రాకపోతే తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు.

## ఎలికట్టే గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన వేముల వీరేశం

**చిట్యాల, నవంబర్ 19(మనం న్యూస్):** చిట్యాల మండలం ఎలికట్టె గ్రామంలో శాసనసభ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం. అనంతరం బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరాగ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా వేముల వీరేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మీ అందరి ఆశీర్వదం తీసుకోవడానికి మీ గ్రామానికి రావడం జరిగింది అని. రాష్ట్ర ప్రజలు మెత్తం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, దుబ్బాక అమరేందర్ రెడ్డి, చిట్యాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనరసింహ, పోకల దేవదాస్, మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.